Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక


ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 309 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 10 ఏప్రిల్ 2025





## ఆదాయ మార్గాలపై దృష్టి

# సారించండి

అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం

ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి

మిగతా 2లో

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర

గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం

ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర







# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు

ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు

ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్



# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

విశాఖపట్టణం:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు

ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది..

కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది..

## రష్యా తరపున యుద్ధంలో చైనీయులు..

# ఉక్రెయిన్ ఆరోపణ



**ఇంటరన్నెట్‌డెస్క్:** ఉక్రెయిన్- రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కీవ్‌తో మాస్కో చేస్తున్న పోరాటంలో చైనా పౌరులు కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈమేరకు ఆరోపణలు చేశారు. తమ బలగాలు ఇద్దరు చైనీయులను అదుపులోకి తీసుకున్నాయని ఓ వీడియోలో ఆయన పేర్కొన్నారు. రష్యా సైన్యంతో కలిసి పోరాడుతున్న ఇద్దరు చైనీయులను డోనెట్స్క్ ప్రాంతంలో తమ దళాలు బంధించాయని జెలెన్‌స్కీ తెలిపారు. వారి వీడియోలను తమ వాళ్లు చిత్రీకరించారని వెల్లడించారు. వారి వ్యక్తిగత డేటా, బ్యాంకు కార్డులతో సహా ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. తమ దళాలు మొత్తం ఆరుగురు చైనీయులతో పోరాడగా.. ఇద్దరిని బంధించారన్నారు. రష్యా సైన్యంలో చైనీయుల సంఖ్య మరింతమంది ఉన్నారనే సమాచారం తమకు ఉందన్నారు. దీంతో యుద్ధాన్ని ముగించాలనే ఉద్దేశం అధ్యక్షుడు పుతిన్ కు లేదని స్పష్టమవుతోందన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునే దేశాలు దీనిపై స్పందించాలన్నారు. ఈ పౌరులను చైనా ప్రభుత్వం పంపించి ఉండదని, వారే రష్యా దళాలతో ఒప్పందం కుదుర్చుకుని ఉండవచ్చని ఉక్రెయిన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణలపై డ్రాగన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, దీనిపై చైనా తప్పక వివరణ ఇవ్వాలని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సైబిగా పేర్కొన్నారు. తాజా ఘటనపై అమెరికా స్పందించింది. ఇది తమను కలవరపాటుకి గురిచేసిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ పేర్కొన్నారు. కీవ్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు చైనా మద్దతు ఉందనేది దీనిద్వారా తెలుస్తోందన్నారు. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో భాగంగా రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా భారీసంఖ్యలో సంప్రదాయ ఆయుధాలను, 10-12వేల మంది వరకు బలగాలను పంపిందని పాశ్చాత్య మీడియా గతంలో వెల్లడించింది.




# ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి

ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి

బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష

అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ

# కులగణన

కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

వారి వాటా వారికి దక్కడంలో అవకాశం

అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి

రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్

అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్



రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు.

అహ్మదాబాద్: కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు,

మిగతా 2లో

# మోడీతో దేశానికి తీవ్ర నష్టం



ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం

రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం

తెలంగాణ విముక్తికి పటేల్ కారణం

తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు

అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

తెలంగాణ గడ్డపై భాజపాను అడుగుపెట్టనివ్వబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

అహ్మదాబాద్ ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం

తెలంగాణే అని గర్వంగా తెలిపారు.

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం



హైదరాబాద్: నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ–పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ– ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ–గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు– గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు– చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023–24 కంటే 2024–25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు– వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

తిరుపతి:గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014–19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019– 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం

చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్ల ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు–న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు– చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు– పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు–లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

హైదరాబాద్: పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోదీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ–ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు– పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు–కున్న నమ్మకాన్ని నిలబెట్టు–కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ–ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ–ఆర్ ఊచించారు.




# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన



ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు

పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోదీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోదీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ–(ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు..

బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు.

ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు–లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3–4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది.

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని



ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు–, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు.

ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద

మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఇందుకోసం కాదు ఆయనకు ఓటేసిందని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం



**హైదరాబాద్:** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు.

కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి

ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది.

చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్

పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో

## విలక్షణ నటుడు ఎం. బాలయ్య
## నేడు జయంతి..వర్ధంతి సంద్భంగా

హైదరాబాద్,: టాలీవుడ్‌లో విలక్షణమైన నటుడు బాలయ్య. అమృతా ఫిలింస్ పతాకంపై ఆయన ఎన్నో చిత్రాలు నిర్మించారు. మంచి రచయిత, దర్శకుడిగా కూడా ఆయన పేరు సంపాదించు కున్నారు. ఏప్రిల్ 9న ఆయన పుట్టినరోజు కావడం..బాలయ్య పుట్టినరోజు నాడే తిరిగిరాని లోకాలకు వెళ్లడం విశేషం.. బాలయ్య పూర్తి పేరు మన్నవ బాలయ్య. 1930 ఏప్రిల్ 9న గుంటూరు జిల్లా అమరావతి సమీపంలోని వైకుంతపురములో జన్మించారు. నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత ఇలా తన బహుముఖ ప్రజ్ఞతో చిత్రసీమకు సేవలందించారు. కథారచయితగా, దర్శకుడిగా, నటుడిగా బాలయ్య తెలుగు చిత్ర పరిశ్రమకుసుపరిచితుడు. సినీరంగంలో విభిన్న పాత్రలలో నటించి ప్రేక్షకులలో మంచి గుర్తింపు ఏర్పర చుకున్నాడు.1958లో వచ్చిన 'ఎత్తుకు పై ఎత్తు' సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన బాలయ్య దాదాపు 300 సినిమాల్లో నటించారు. బాలయ్య నటుడిగానే కాకుండా నిర్మాతగా, రచయితగా, దర్శకుడిగా పలు విభాగాల్లో పనిచేసి సినీరంగంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఈయన కథా రచయితగా 'ఊరికిచ్చిన మాట' సినిమాకు నంది అవార్డును అందుకున్నాడు. 1971లో అమృత అనే బ్యానర్‌ను స్థాపించి సూపర్ స్టార్ కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి వంటి స్టార్ హీరోల సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. ఆయన తన బ్యానర్ లో 10 సినిమాలను నిర్మించాడు. చెల్లెలి కాపురం చిత్రానికి నిర్మాతగా నంది అవార్డు అందుకున్నాడు. ఆయన దర్శకత్వంలోనే వచ్చిన అన్నదమ్ముల కథ మంచి పేరు తెచ్చుకుంది. కృష్ణంరాజు హీరోగా నటించిన 'నిజం చెబితే నేరమా?' సినిమాతో ఈయన దర్శకుడిగా మెగా ఫోన్ పట్టాడు. 'పసుపు తాడు', 'పోలీస్ అల్లుడు' వంటి సినిమాలకు దర్శకత్వం వహించాడు. బాలయ్య కుమారుడు తులసీరామ్ కూడా కొన్ని చిత్రాల్లో కథానాయకుడిగా నటించాడు. 'మన్మధుడు' సినిమాలో నాగార్జునకు తాతగారిలా, మల్లీశ్వరీలో కత్రినాకైఫ్‌కు తాతగా, మిత్రుడు సినిమాలో బాలకృష్ణ తాతగా మనకు ఎక్కువగా గుర్తుండి పోయారు.

ఉత్తేజిత దినపత్రిక



# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80- 7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబందించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝూరడ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..



గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.

ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ందని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది.



మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.

ఉత్తేజిత దినపత్రిక

# భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు 31,వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

## బి గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి





ఎమ్మిగనూరు ఏప్రిల్ 9 బుధవారంభూ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 31 వ వర్ధంతి కార్యక్రమం ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పూలమాలేసి నివాళులర్పించారు.

అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ...చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో ముఖ్య పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతుల, కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసే రైతుల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. 1974లో సోవియాట్ యూనియన్ అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసిందని ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం సేవలకు గుర్తింపుగా లభించిందని అన్నారు అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్పతనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు జరుగుతే వెంటనే స్పందించి స్వయంగా వెళ్లే వాళ్ళని అన్నారు. తన జీవితాన్ని పార్టీ శ్రేయస్సు కోసం ధారబోశారని, తన యావద్ 400 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని కొనియాడారు. తను మరణిస్తే బట్టలు పేదవారికి పుస్తకాలు పార్టీ గ్రంధాలయాలకు అప్పజెప్పాలని వీలునామలో పేర్కొన్నారని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకై ముందుకు సాగుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సిపిఐ నగర కార్యదర్శి కోట మాలాద్రి మాట్లాడుతూ అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్పదనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నడిపారని, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమించి భూ పోరాటాల ద్వారా పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచిపెట్టారని అందుకే అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి ఆశయ సాధన కోసం నగరంలో ఉన్న పార్టీ కార్యకర్తలంతా ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, దాదావలి, కెసి జబ్బర్, కాజా, వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, రాజీవ్, ఇస్మాయిల్, అబ్దుల్,రఫీక్,మన్సూర్, నాగేంద్ర,ఆంజనేయులు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నవనీత కృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 09



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాబేళ్ల పిల్లల సంరక్షణ కేంద్రం, శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళ దిబ్బ బీచ్ ల వద్ద గల

# సముద్రంలోకి తాబేళ్ల పిల్లలను వదిలిన జిల్లా కలెక్టర్

### అంతరించి పోతున్న తాబేళ్లు జాతిని కాపాడాలి

### తాబేళ్లను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

### బీచ్ ల వద్ద ప్లాస్టిక్ నివారణ దిశగా కృషి చేస్తూ అంతరించి పోతున్న తాబేళ్లు జాతిని కలిసి కట్టుగా కాపాడుదాం : జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్

తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 9 :



అంతరించి పోతున్న సముద్ర తాబేళ్ళు జాతిని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆన్నారు. బుదవారం చిల్లకూరు మండల లోని తాబేళ్ల పిల్లల సంరక్షణ కేంద్రం, శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళ దిబ్బ బీచ్ లోకి జిందాల్ ఫౌండేషన్ వారి ఆధర్వంలో చేపట్టిన క ఆలివ్ రిడ్లి సముద్ర తాబేళ్ల గుడ్లను సేకరించి ఉత్పత్తి చేసిన పిల్లలను జిల్లా అటవీ శాఖ అధికారీ వివేక్, జిందాల్ పవర్ లిమిటెడ్ planted అధినేత శ్రీనివాస రావు తో కలిసి సముద్రం లోకి వదిలిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సముద్ర తాబేళ్లను రక్షించే బాధ్యత అటవీ శాఖ అధికారులతో పాటు సంబంధిత ప్రాంత ప్రజల సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. సముద్ర తాబేళ్లు కొన్ని నెలల పాటు వేల కి మీ దూరం ప్రయాణం చేసి తీర ప్రాంతాలకు వచ్చి గుడ్లు పెట్టడం జరుగుతుందని, వాటిని రక్షించి తాబేళ్లు ఉత్పత్తి, పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు. అంతరించిపోతున్న తాబేళ్ళ ను కాపాడాలని వీటి ద్వారా మనుషులకు, ప్రకృతిని మేలు జరుగుతుందని అన్నారు. వీటి పరిరక్షణకు ప్రభుత్వం చొరవ తీసుకుని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి తగు సూచనలు ఇస్తోందని , డిపార్ట్మెంట్ వారితో పాటు ఇక్కడ ప్రజలు, మత్స్యకారులు కూడా వీటికి సహకరించాలని తెలిపారు. నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు నాలుగు నెలలు వాటి ఉత్పతి కాలం అని వాటి గుడ్లను సేకరించి అవి పొదిగిన తరువాత వాటి పిల్లలను తిరిగి సముద్రంలోకి వదిలేలా అటవీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అలాగే వారికి సహకారం అందిస్తున్న ఎన్ జి ఓ లు,మరియు జిందాల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళు దిబ్బ బీచ్ లు రెండు సుందరమైనవి అని పర్యాటక ప్రాంతాలకు అనుకూలమైనవి అన్నారు. రెండు బీచ్ లో ప్లాస్టిక్ వాడకంను నివారించి, పర్యావరణ కు కృషి చేయాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇంత ఆహ్లాదకర బీచ్ లు ఉన్నాయని ఎవ్వరికీ తెలియదు అన్నారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని ఈ ఆహ్లాదకర వాతావరణం బీచ్ ల కు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ.. శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళ దిబ్బ బీచ్ ల వద్ద ప్లాస్టిక్ నివారణ దిశగా కృషి చేస్తూ.. అంతరించి పోతున్న తాబేళ్లు జాతిని కలిసి కట్టుగా కాపాడుదా%శీ% అన్నారు. శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళు దిబ్బ బీచ్ లను ప్రపంచ బెస్ట్ తాబేళ్ళు గ్రామం, రిసార్ట్ ప్రాంత%శీ%గా మార్చుదా%శీ% అని తెలిపారు. ఇక్కడ ఉన్న తాబేళ్లు 1000 కి. మీలు ప్రయాణించి ఇక్కడి వస్తున్నాయని వీటిని సంరక్షించాల్సిన బాద్యత ఉన్నదని అన్నారు. కార్పొరేట్ సామాజిక భాద్యత క్రింద సహకరం అందిస్తూ ఇక్కడ పనులు చక్కగా జరిపిస్తున్న జిందాల్ పవర్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఫారెస్ట్ రేంజ్ అధికారులు కూడా బాగా పనిచేస్తున్నారని అన్నారు. ఇక్కడ ఉన్న ఊర్ల అభివృద్ధికి ఏ విదంగా సహకారం కావాలనేది చెబితే జిల్లా కలెక్టర్ గారితో చర్చించి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తాబేళ్లు రక్షణ కు ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని అన్నారు.జిందాల్ పవర్ లిమిటెడ్ ప్లాంటెడ్ అధినేత మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత దిశగా జిందాల్ ఫౌండేషన్ సంస్థ తరఫున కృషి చేస్తున్నామని అన్నారు. ఫిషర్ మెన్ కమిటీల వారికి చేదోడుగా ఉంటూ అలాగే ప్రకృతిని పరిరక్షించేందుకు జిందాల్ పవర్ సంస్థ ద్వారా కార్పొరేట్ సామాజిక బాద్యత క్రింద సహకారం అందించడం జరుగుతోందని అన్నారు. ఆలివ్ రిడ్లీ సముద్ర తాబేలు పరిరక్షణకు మేము చేస్తున్న ఈ ప్రయత్నం ద్వారా సముద్ర పర్యావరణ స్థిరత్వానికి మరియు సమతుల్యతకు దోహద పడుతుందని అన్నారు. తాబేళ్లను సంరక్షిస్తే అవి ప్రకృతిని సంరక్షిస్తాయని అన్నారు. Jindal Power Limited & JINDAL Foundation అద్వర్యంలో 10 వేల గుడ్లను సేకరించి వాటిని సురక్షితంగా పరిరక్షిస్తున్నామని
దశలవారీగా ఇప్పటి వరకు 3500 పిల్లలను వదలడం జరిగిందని, ఈ రోజు 500 తాబేలు పిల్లలను జిల్లా కలెక్టర్ గారు వదలడం జరిగింది అని అన్నారు. ఆలివ్ రిడ్లీ సముద్ర తాబేలు జెల్లీ ఫిష్ జనాభాను నియంత్రించేందుకు, సముద్ర ఆహార.

# పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలి.

తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 09.



నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 25 వార్డులో గల కర్ణాల వీధి, అరవల్లి వీధి, వేశాలమ్మ గుడి వీధి, బలిజ వీధి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వస్తున్న పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో చెత్త వాహనం వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ లో తిరుపతి ముందుస్థానంలో ఉండేలా ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ జరుగుతోందని అనరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ నరసింహచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.




# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

తలసేమియా బాధితుల పిల్లల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుందాం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి, ఎమ్మిగనూరు ఏప్రిల్ 9 బుధవారం



భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణం నందు తల సేమియా బాధితుల పిల్లల ప్రాణాలు కాపాడేందుకు తమవంతుగా రక్తదాన శిబిరమును ఏర్పాటు చేసినట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కదిరికోట ఆదెన్న, జి. ఆనంద్ చైతన్య మాదిగలు తెలిపారు. వారు బుధవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్ళు నిండిన సందర్భంగా వేలాది మందితో ఏప్రిల్ 14న రాజ్యాంగం వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తూ... పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. మానవత్వంతో రక్తదానం చేయదలచిన వారు రక్తదాన శిబిరం కోఆర్డినేటర్ దేవెబెట్ట హనుమంతు సెల్ :9701010198 కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఉపాధ్యాయులు పి. మాదన్న ఆధ్వర్యంలో... రాజ్యాంగం- అంబేద్కర్ ల పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మరియు టాలెంటును ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రములతో పాటు బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తలపెట్టిన వజ్రోత్సవ వేడుకలకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు, ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున హాజరై సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రోజా ఆర్ట్స్ ఉసేని, రక్తదాన శిబిరం కోఆర్డినేటర్ దేవెబెట్ట హనుమంతు,
దళిత నాయకులు గుడికల్ స్వామి దాసు, కోటేకల్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం2.0 పై గ్రామస్తులకు అవగాహన

- సారా తో జీవితాలు నాశనం చ

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 9 -: నాటు సారా పై ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్రంలో నాటు సార నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం2.0 కార్యక్రమం చేపట్టినట్లు ఎక్సైజ్ ఎస్ఐ .భాష్యం శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోళ్ల బావాపురం గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నవోదయం 2.0 నాటు సారా దుష్ప్రభావం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మడం వలన చట్టపరంగా తీసుకునే చర్యలు, నాటుసారా సేవించడం వలన కలిగే దుష్ఫలితాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ప్రొహిబిషన్ సిబ్బంది శంకర్ నాయక్, శివన్న, సుధీర్ కుమార్ , రమీజాబీ, మహిళా పోలీస్ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం

విజయవాడ:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు- ఎస్సీ, ఎస్టీ-లపై వేధింపుల నిరోధక చట్టం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ- (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ- అట్రాసిటీ- నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ- సమావేశాలు కూడా క్రమంతప్పకుండా

జరిగేలా ఆర్డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు- నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు-
వివరించారు. అట్రాసిటీ- కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

# సరిహద్దు భద్రతకు.. ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థ: అమిత్ షా



శ్రీనగర్: దేశ సరిహద్దుల్లో చొరబాట్లను నివారించేందుకు కేంద్రం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను మోహరిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఉగ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు, భూగర్భ సొరంగాలను గుర్తించి ధ్వంసం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్ హీరానగర్ సెక్టార్‌లోని బీఎస్ఎఫ్ బోర్డర్ ఔట్‌పోస్ట్ 'వినయ్'ను సందర్శించిన కేంద్రమంత్రి.. సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.

"సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు రెండు నమూనాల ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేశాం. వాటి ఏర్పాటు అనంతరం సమాచార సేకరణ, శత్రువుల ఆగడాలకు వేగంగా అడ్డుకట్ట వేయడం సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చొరబాట్లు, సొరంగాలను గుర్తించేందుకు అనేక పరీక్షలు నిర్వహించాం. కొన్ని సంవత్సరాల్లో భారత్- పాకిస్థాన్, భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులు పూర్తిస్థాయిలో సాంకేతికత నిఘాలో ఉంటాయి" అని అమిత్ షా తెలిపారు. భద్రతకు సంబంధించి 26కు పైగా ప్రాజెక్టులు ప్రస్తుతం పరీక్ష దశలో ఉన్నాయని, వాటిలో యాంటీ-డ్రోన్ టెక్నాలజీ కూడా ఉందని చెప్పారు. వచ్చే మార్చి కల్లా సానుకూల ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

పర్యటనలో భాగంగా కఠువా జిల్లాలో 2019లో అమరుడైన బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ ప్రసాద్‌కు అమిత్ షా నివాళులర్పించారు. బీఎస్ఎఫ్ సిబ్బంది త్యాగాలు, శౌర్య పరాక్రమాలను ప్రశంసించారు. "దేశ భద్రత విషయానికి వస్తే బీఎస్ఎఫ్‌కు ఘన చరిత్ర ఉంది. విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సవాళ్లను ఎదుర్కొంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారు. భద్రతా బలగాలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్థానికంగా రూ.47 కోట్లతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

## జాతీయ పార్టీలకు విరాళాలు.. భాజపా టాప్



దిల్లీ: 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ పార్టీలు పొందిన విరాళాల వివరాలను ఏడీఆర్ (అసోసియేటెడ్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్) వెల్లడించింది. దీని ప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపాకు అత్యధిక విరాళాలు అందాయి. ఆ పార్టీకి రూ.2243 కోట్లు సమకూరాయి.

ఇక అన్ని పార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం రూ.2,544.28 కోట్లుగా ఉంది. గత ఏడాది ఈ సంఖ్య రూ.12,547 కోట్లు. ఈ ఏడాది వచ్చిన మొత్తం విరాళాల్లో ఒక్క కాషాయ పార్టీయే 88 శాతం దక్కించుకుంది. విరాళాల్లో 211 శాతం పెరుగుదల కనిపించింది. ఇక ఆ తర్వాత రూ.281 కోట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. ఆమ్‌ఆద్మీ పార్టీ, సీపీఎం, నేషనల్స్ పీపుల్స్ లాంటి పార్టీలకు తక్కువ మొత్తంలో విరాళాలు వచ్చాయి. ఇక బీఎస్పీ మరోసారి తమకు ఎలాంటి విరాళాలు రాలేదని ప్రకటించింది.

## మార్కెట్ నష్టాలు.. స్వయంగా చేసుకున్న గాయాలు: కాంగ్రెస్



దిల్లీ: స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. మార్కెట్లు నష్టపోవడం చూసి తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీల చర్యల కారణంగానే మార్కెట్లు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నాయని ఆరోపించారు. టారిఫ్‌లకు తగ్గట్లుగానే మార్కెట్లు స్పందిస్తున్నాయన్నారు. "ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను తాము మంచి స్నేహితులుగా అభివర్ణించడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఇద్దరూ తమ ఆర్థికవ్యవస్థలు పతనం అవ్వడానికి స్వయంగా సమస్యలు సృష్టించుకోవడంలో నిపుణులు. 2016 నవంబర్ 8న చేసిన నోట్ల రద్దు, 2025 ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చిన పరస్పర సుంకాలు వీటికి ఉదాహరణలు" అని ఆయన అన్నారు.

## నేను బతికున్నంత కాలం.. మీ ఉద్యోగాలకేమీ కాదు: మమతా బెనర్జీ



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు విని శోకంతో తన గుండె బండరాయిగా మారిందని అన్నారు. తాను ప్రాణాలతో ఉన్నంతవరకు అర్హులెవరు తమ ఉద్యోగాలు కోల్పోలేరని హామీ ఇచ్చారు. "ఇటీవల అత్యున్నత న్యాయస్థానం టీచర్ల నియామకం అంశంలో ఇచ్చిన తీర్పు విని నా హృదయం శోక సంద్రమైంది. బండరాయిగా మారింది. ఆ తీర్పు ఆమోదయోగ్యంగా లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు నన్ను జైల్లో పెట్టే అవకాశం లేకపోలేదు. ఎవరైనా నాకు సవాల్ విసిరితే.. వారికి సమాధానం చెప్పగలను. అర్హులు ఉద్యోగాలు కోల్పోడాన్ని భరించలేను. నేను ప్రాణాలతో ఉన్నంతవరకు వారి ఉద్యోగాలను కాపాడతాను" అని టీచర్లతో సమావేశమైన సందర్భంగా దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## పారిపోవద్దు.. ఉద్యోగాలివ్వండి: రాహుల్ గాంధీ



బిహార్‌లోని బెగుసరాయ్‌లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్‌యూఐ(నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) నేషనల్ ఇన్‌ఛార్జి కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈసందర్భంగా యువతకు ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు. బిహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని.. యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బిహార్ యువత సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. బిహార్‌లో నిర్వహిస్తున్న 'వైట్ టీ-షర్ట్' ఉద్యమంలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని.. అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, పేపర్ లీక్‌లు మొదలైన సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

## ఈసారి వెరీ ఇంట్రెస్టింగ్‌గా సీడబ్ల్యూసీ సమావేశాలు

గుజరాత్: అహ్మదాబాద్ వేదికగా రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు కాంగ్రెస్ విస్తృత స్థాయి సీడబ్ల్యూసీ సమావేశాలు జరుగనున్నాయి. పార్టీ బలోపేతం, పార్టీ పునరుద్ధరణ చేసే లక్ష్యంగా సమావేశంలో చర్చించనున్నారు. రేపు(మంగళవారం) ఉదయం 11 గంటలకు విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభకానుంది. ఎల్లుండి(బుధవారం) ఉదయం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సమావేశం జరుగనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 64 ఏళ్ల తర్వాత "ఏఐసీసీ" కీలక సమావేశాలు జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో, సుమారు 1200 మంది ఏఐసీసీ సభ్యులతో పాటు, మొత్తం 1500 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలు నిర్వహించాలని గత ఏడాది (2024) డిసెంబర్ 26వ తేదీన కర్నాటకలోని బెలగావిలో జరిగిన విస్తృత "కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ" (సీడబ్ల్యూసీ) సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## గాజా.. ఇక ఎవరూ ఉండలేరక్కడ!



గాజాలోకి చొచ్చుకుపోతోన్న ఇజ్రాయెల్ సైన్యం 50 శాతం భూభాగాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు గత నెల నుంచి హమాస్‌పై యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడంతో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతోంది. ఇళ్లు, పొలాలు, ఇతర మౌలిక సదుపాయాలను మళ్లీ వాడుకోలేని విధంగా ధ్వంసం చేస్తున్నాయని హక్కుల సంఘాలు వెల్లడించాయి. దాంతో మిలిటరీ బఫర్ జోన్ ఇటీవల వారాల్లో రెట్టింపయింది. బందీలను విడిపించేందుకే ఈ స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఇజ్రాయెల్ చెప్తోంది. హమాస్ ఓడిపోయిన తర్వాత గాజాలో భద్రతాపరమైన నియంత్రణను కలిగి ఉంటామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఈ కూల్చివేతల్లో భాగమైన ఒక సైనికుడు మాట్లాడుతూ.. "వారు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగల్లేదు. ఇక వారు ఎప్పటికీ తిరిగి రారు" అని పాలస్తీనా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. ఆ నేల బంజరు భూమిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. తమ దేశాన్ని రక్షించుకోవడానికి, మరీ ముఖ్యంగా 2023లో హమాస్ దాడితో భయాందోళనల్లో చిక్కుకుపోయిన దక్షిణ ప్రాంతంలో భద్రతను మెరుగుపర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పింది.

## వక్ఫ్ చట్ట చెల్లుబాటుపై పిటిషన్ల విచారణకు సుప్రీం సమ్మతి

దిల్లీ: వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ డీఎంకే సహా పలు పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. జమీయత్ ఉలేమా-ఏ-హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ చేసిన వాదనలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. త్వరలోనే విచారణ తేదీని ప్రకటిస్తామంది.

## సౌదీలో అక్రమ వలసదారులపై కొరడా వారంలో 18,000 మందికి పైగా అరెస్ట్




సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపించింది. వారం వ్యవధిలో సుమారు 18,407 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా రెసిడెన్సీ, లేబర్, సరిహద్దు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వీరిని అదుపులోకి తీసుకొన్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నవారు.. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్ చేసి ఈ కార్యక్రమం జరిగింది. వీరిలో 12,995 మంది అక్కడి నివాస చట్టాలను, 3,512 మంది సరిహద్దు భద్రతా చట్టాలను, 1,900 మంది లేబర్ చట్టాలను ఉల్లంఘించినట్లు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది.

అరెస్టు అయినవారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియా నుంచి వచ్చినట్లు గుర్తించారు. ఆ తర్వాత 28శాతం మంది యెమన్ వాసులుగా గుర్తించారు. ఇక నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. ఇక వీరిలో 7,523 మందిని నేరుగా డిపోర్ట్ చేశారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసే వారిపైనా చర్యలు తీసుకొంటున్నారు. ఈ కోవలోనే 21 మందిని అరెస్టు చేశారు. వీరు ఆశ్రయం ఇవ్వడం, రవాణాకు సహకరించడం వంటివి చేశారు.

## ఒకసారి ఆ ప్రాంతాలకు వెళ్లండి.. భారత యువతకు బిల్‌గేట్స్ సూచన



ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారత యువతకు కీలక సూచనలు చేశారు. యువత ఎక్కువగా ప్రయాణాలు చేయాలని.. పేదలు నివసించే ప్రదేశాలను ఒకసారి పరిశీలించాలని కోరారు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రపంచంలోనే భారత్ టాలెంట్ హబ్‌గా ఎందుకు మారుతోందని ఎదురైన ప్రశ్నపై బిల్‌గేట్స్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భారతీయులు గొప్ప ప్రతిభావంతులు. సులభంగా సమస్యలను పరిష్కరిస్తారు. వారి ఆవిష్కరణలను చూస్తే ఈ విషయం అవగతమవుతుంది. డిజిటల్ రంగంలోనూ భారత్ దూసుకెళుతోంది. 'ఆధార్' లాంటి సంబంధిత కార్యక్రమాలు ఇందుకు నిదర్శనం" అంటూ ఆయన ప్రశంసించారు.

**ఒకసారి పరిశీలించండి..**

"భారత్‌లోని యువకులు ఎక్కువగా ప్రయాణాలు చేయాలి. పేదలు నివసించే ప్రాంతాలను ఒకసారి పరిశీలించండి. అక్కడి వారు ఎంతో తెలివైనవారు. కానీ, వారికి అవకాశాలు తక్కువ. మంచి విద్య అందడం లేదు.

వారికి ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వీటిని యువత గమనించాలి" అని సూచించారు. ఈ పాడ్‌కాస్ట్‌లో తన ఆస్తికి సంబంధించిన విషయాలను కూడా పంచుకున్నారు. తండ్రి కూడబెట్టిన ఆస్తిపై ఆధారపడకుండా వాళ్లు సొంతంగా సంపాదించుకోగలరనే నమ్మకం తనకు ఉందన్నారు. తాను సంపాదించిన మొత్తంలో 1 శాతం కంటే తక్కువ పిల్లలకు ఇస్తానని తెలిపారు.



## ఆ నిర్ణయం వెనక్కి తీసుకోండి!

### చైనాకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో.. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34% అదనపు సుంకం విధించాలని చైనా ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై భగ్గుమన్న అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఏప్రిల్ 8లోగా డ్రాగన్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచించారు. లేదంటే ఏప్రిల్ 9 నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశంతో చర్చలు కూడా నిలిపివేస్తామని తేల్చి చెప్పారు.

"అమెరికాపై చైనా 34 శాతం అదనపు సుంకాలను ప్రకటించింది. ఆ దేశం ఇప్పటికే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తోంది. కంపెనీలకు అక్రమ రాయితీలు, దీర్ఘకాలికంగా కరెన్సీ అవకతవకలకు పాల్పడుతోంది. నేను హెచ్చరించినప్పటికీ.. అదనపు సుంకాల ద్వారా అమెరికాపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఏ దేశమైనా యత్నిస్తే వెంటనే మరిన్ని టారిఫ్‌లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. తొలుత ప్రకటించిన దానికంటే పెద్దఎత్తున విధిస్తాం. అందువల్ల.. ఏప్రిల్ 8 నాటికి చైనా తన 34 శాతం అదనపు సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేకపోతే.. ఏప్రిల్ 9 నుంచే ఆ దేశంపై 50% అదనపు టారిఫ్‌లు విధిస్తాం. ఆ దేశంతో అన్ని చర్చలూ రద్దు చేస్తాం" అని సామాజిక మాధ్యమాల వేదికగా ట్రంప్ హెచ్చరించారు. అంతకుముందు ట్రంప్ చైనాపై 34% ప్రతీకార సుంకాలను ప్రకటించారు. దీనికి డ్రాగన్ సైతం దీటుగా స్పందించింది. రెండువిధాలా

వాడుకునేందుకు అవకాశం

ఉన్న వస్తువులను అమెరికాకు చెందిన 16 సంస్థలకు ఎగుమతి చేయడంపై నిషేధం విధించాలని నిర్ణయించింది. అమెరికాలోని రక్షణ, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ల పరిశ్రమలను దెబ్బతీసే రీతిలో కొన్ని రకాల అరుదైన ఖనిజాల ఎగుమతులపై నియంత్రణలు ప్రకటించింది. దీంతోపాటు ప్రతీకార సుంకాలపై 'ప్రపంచ వాణిజ్య సంస్థ' (డబ్ల్యూటీవో)లో వ్యాజ్యం దాఖలు చేసింది. ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానంటూ స్పష్టం చేశారు.

# ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12



లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.

> రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్‌ఆర్ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హోం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

# సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

> అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

> ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

# బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం, 600 మంది అరెస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ నడుస్తున్నారు. యూకేలో నివసిస్తున్న 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 3 వేల మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్రమ వలసలపై తీవ్ర కఠినంగా ఉంటామని యూకే ప్రధాని తేల్చి చెప్పారు. యూకే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటివరకు బ్రిటన్‌లో ఉన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

బ్రిటన్‌లో ఉంటున్న అక్రమ వలసదారులపై.. అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గతేడాది జులైలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి నుంచే బ్రిటన్‌లో అక్రమ వలసలను లేబర్ పార్టీ అడ్డుకుంటూనే ఉంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు మొత్తం 3 వేల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు అక్కడి అధికారులు గణాంకాలు విడుదల చేస్తున్నారు. ఇందులో ఒక్క జనవరిలోనే ఏకంగా 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు బ్రిటన్ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.





ఇక యూకేలో అక్రమ వలసలపై తాజాగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని.. బ్రిటన్‌లో ఇక అక్రమ వలసలకు ముగింపు పలకనున్నట్లు తాజాగా ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. యూకేలో అక్రమ వలసలు పెరిగాయని పేర్కొన్న కీర్ స్టార్మర్.. చాలా మంది అక్రమంగా బ్రిటన్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వలసలను తాము ప్రోత్సహించమని తేల్చి చెప్పిన యూకే పీఎం.. త్వరలోనే వాటిని ముగిస్తామని స్పష్టం చేశారు. గతేడాది బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన ఈ లేబర్ పార్టీ.. ప్రధానంగా సరిహద్దు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఈ ఏడాది జనవరిలో యూకే ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బ్రిటన్ వ్యాప్తంగా వందల మంది అక్రమ కార్మికులను అరెస్టు చేశారని యూకే హోం శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరంతా అక్రమంగా బ్రిటన్‌లోకి అడుగుపెట్టినట్లు గుర్తించారు. బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ సెంటర్లు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు బ్రిటన్ అధికారులు గుర్తించారు. దాదాపు 828 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు మొత్తంగా.. 609 మందిని అరెస్ట్ చేసినట్లు యూకే హోంశాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు దాదాపు 3వేల మందికిపైగా అక్రమ వర్కర్లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నాయి.

అయితే వివిధ దేశాల నుంచి కొంత మందికి ఉద్యోగాల ఆశ చూపించి.. వారిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ఎంతో ప్రమాదకరమైన మార్గాల్లో బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు చెబుతున్నారు. అందులో కొందరు ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదుకుంటూ యూకేలోకి వచ్చినట్లు తాము చేసిన తనిఖీల్లో బయటపడినట్లు చెప్పారు.

అయితే ఈ అక్రమ వలసదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించే విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని బ్రిటన్ అధికారులు తెలిపారు. మరోవైపు.. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఇక.. ఇటీవలె అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా.. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్నవారిని గుర్తించి మరీ.. వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నారు.

# హైకోర్టు కేసులు వాయిదా పడేలా చేస్తున్న కుంభమేళా..

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలు మూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది భక్తులు హాజరు అవుతున్నారు. రోజూ కోటి మంది వరకు వస్తూ.. పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. గత వారం రోజులుగా భక్తుల తాకిడి ఎక్కువ కాగా.. ఆ ఎఫెక్ట్ హైకోర్టుపై పడింది. ముఖ్యంగా అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13వ తేదీన ప్రారంభం కాగా.. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వెళ్తున్నారు. విదేశాల నుంచి సైతం ప్రముఖులు వస్తూ.. త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. ముఖ్యంగా వారం రోజుల నుంచి అయితే



పెండింగ్‌లో పడేలా చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పోటెత్తుతుం డగా.. రోడ్లన్నీ స్తంభించిపో యాయి. దాదాపు 60 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. భక్తులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. కేవలం కుంభమేళాకు వెళ్లే వాళ్లే కాకుండా సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా 200 నుంచి 300 కిలో మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోయాయి. 50 కిలో మీటర్లు ప్రయాణించేందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. 45 రోజుల పాటు సాగే ఈ మహా కుంభమేళా జనవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. అప్పటి వరకు ప్రజలకు ట్రాపిక్ సమస్యలు తప్పేలా లేవు.

అయితే ఈ ట్రాఫిక్ సమస్యల వల్లే ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో కేసులన్నీ గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో పడుతున్నాయి. రద్దీ వల్ల పిటిషన్ దారులు, లాయర్లు సమయానికి కోర్టుకు హాజరు కాలేకపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆ కేసులను వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు ఆల్ట్ న్యూస్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెకర్ మొహమ్మద్ జుబేర్ ఓ పిటిషన్ వేశారు. ఘజియాబాద్ దస్నా దేవి ఆలయం కేసులో నమోదు అయిన క్రిమనల్ కేసును కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు అలహాబాద్ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ కుంభమేళా ట్రాఫిక్ కారణంగా పిటిషనర్లు కోర్టుకు హాజురు కాలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక జస్టిస్ సిద్దార్థ్ వర్మ, జస్టిస్ యోగేంద్ర కుమార్ శ్రీవాత్సవ్ కేసును వాయిదా వేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల వల్ల ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కారణం వల్లే ఇరు పార్టీలకు చందిన వాళ్లు హాజరు కాలేకపోయారని స్పష్టం చేశారు. దీని కారణంగానే జుబేర్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు అరెస్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కేజ్రీవాల్ ఓటమికి ప్రధాన కారణం ఏంటి అనేది ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లినప్పుడే ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత సీఎం పదవి నుంచి తప్పుకోవడమే ఆయన చేసిన అతి పెద్ద తప్పిదం అని తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామానే.. ఆప్‌కు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జన్ సురాజ్ పార్టీ అధినేత, పోల్ స్ట్రాటజిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలు చెప్పారు. అదే సమయంలో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించారు. గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసిందని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం ఆయన చేసిన అతి పెద్ద తప్పు అని వెల్లడించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా.. ప్రభుత్వ వ్యతిరేకతనే అని చెప్పారు. ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సిందని చెప్పారు. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం.. ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే అయ్యిందని వెల్లడించారు.

అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందని.. దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం కష్టమేనని చెప్పారు. ఇక చాలా కష్టపడితే కానీ.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.

## కోతి చేసిన పనికి శ్రీలంక వ్యాప్తంగా కరెంట్ కట్!

కోతుల గురించి అవి చేసే రచ్చ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఊరికే వెళ్తున్న వారిపై విరుచుకు పడుతూ.. రచ్చ చేసే కోతులను చూస్తే ధైర్యంగా ఉండే వాళ్లకంటే భయపడే వాళ్లే ఎక్కువ. అదే ఒకటీ, రెండు కోతులు మాత్రమే ఉంటే పెద్దగా భయపడకుండా ఏ రాయో, కట్టెనో తీసుకుని వెళ్లగొడుతుంటారు. అవి కూడా జనాలు ఎక్కువ ఉంటే జంకుతుంటాయి. కానీ తాజాగా ఓ కోతి మాత్రం దేశ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెట్టింది. అది చేసిన ఓ పని వల్ల శ్రీలంక దేశ వ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. శ్రీలంకలో ఫిబ్రవరి 9వ తేదీ రోజు అంటే ఆదివారం.. దేశవ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. ఒక్కసారిగా దేశం మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో.. ప్రజలు అంతా తీవ్ర సమస్యలు ఎదుర్కున్నారు. ఆసుపత్రులు, కార్యాలయాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా అత్యవసరం అనుకున్న వాళ్లంతా జనరేటర్లనపైనే ఆధార పడాల్సి వచ్చింది. ఉదయం 11 గంటలకు కరెంట్ పోగా.. రాత్రయినా రాలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. సదరు ఆఫీసర్లకు ప్రజలు ఫోన్ల మీద ఫోన్లు చేశారు. అలాగే అనేక మంది సోషల్ మీడియా వేదికగా కరెంటు లేదంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.


ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.


స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే











# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు అడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొండిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టి వద్దు.. పిల్లలు బట్టి పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.





# తిన్నా షుగర్ పెరగదు..!

దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ - 5 కప్పులు, బియ్యం - 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు - 6

పిస్తా పొడి - 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ - 1/4 స్పూన్, బాదం పప్పులు - 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 - 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి - కప్పున్నర, ఓట్స్ - కప్పు, ఖర్జూరాలు - 20, పాలు - 1/4 కప్పు, నెయ్యి - టేబుల్ స్పూన్, యాలకుల పొడి - 1 టీస్పూన్, తెల్ల నువ్వులు - 1/4 కప్పు, కొబ్బరి పొడి - 1/4 కప్పు, తేనె- 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు - 1 కప్పు, గోధుమ పిండి - 1/2 కప్పు, సేమియా - 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ - 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ - 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి -1/4 స్పూన్, ఉప్పు - చిటికెడు, బేకింగ్ పౌడర్ - 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ - 2 చిటికెలు, వెన్న - 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ - 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు - 1 కప్పు, నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్, నీళ్లు - 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.









# స్కిన్ మెరుస్తుంది..

ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచరల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది. ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూఎ% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది



# పోరాటంతో మొదలు..

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందనున్న పాన్ ఇండియా సినిమా 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా ఈనెల మూడో వారం నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ తొలి షెడ్యూల్‌లో భాగంగా నానితో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీనికోసం భాగ్యనగరంలోనే ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇది హైదరాబాద్ కేంద్రంగా సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథాంశంతో ముస్తాబు కానుంది. ఇందులో నాని మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో.. వినూత్నమైన లుక్‌తో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26న థియేటర్లలోకి రానుంది.




# 'పెద్ది'.. తొలి షాట్ అదిరింది!

ఒకే పని సెసేనాకి
ఒకే నాగ బతికేనాకి
ఇంత పెద్ద బతుకెందుకు?
ఏదైనా ఈ నేల మీద
ఉన్నప్పుడే సేసేయాలా
పుడతామా ఏటి... మళ్ళీ
సెప్మీ!" అని అంటున్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.

అదేంటో తెలుసుకోవాలంటే.. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. బలమైన నేపథ్యం, చిత్ర బృందంతో రూపొందుతోన్న పెద్ది చిత్రం భారతీయ సినిమాలో ప్రత్యేక చిత్రంగా సెన్సేషన్‌కి నాంది పలుకుతోంది. శ్రీ రామ నవమి సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ షాట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేసి సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించటం విశేషం. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం విడుదల కానుంది!!



# తడాఖా చాటనున్న తమన్నా

తమన్నా తాజా చిత్రం 'ఓదెల 2'. 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో లాంచ్ కానుంది. ఈ చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి "కాంతార" ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు.-రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్, సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ. తారా గణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి!!



# హిందీలోకి మరో తెలుగందం?

వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో అలరిస్తూ సినీప్రియుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలుగందం అనన్య నాగళ్ల. 'మల్లేశం', 'వకీల్‌సాబ్' లాంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగులో సత్తా చాటిన ఈ భామ.. ఇప్పుడు హిందీలో తొలి అడుగు వేసేందుకు సిద్ధమవుతోంది. ఏక్తా ఫిలిం ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హిమ్మత్ లదుమోర్ నిర్మించనున్న నాయికా ప్రాధాన్య చిత్రంలో అనన్య ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దీనికి రాకేశ్ జగ్గి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే మొదలైంది. దీంట్లో అనన్య గిరిజన అమ్మాయిగా డీగ్లామర్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిసింది. ఇది ఈ ఏడాదిలోనే తెరపైకి వచ్చే అవకాశముంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



# రాములమ్మ బిడ్డకు రాములోరి దీవెనలు

నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/o వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 18న రిలీజ్ కానుంది. శ్రీరామనవమి కానుకగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు!!

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,